# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


గురువారం 26 డిసెంబరు 2024


## ఈ ఊరు చిన్నది కాదు, నాకు మార్గ దర్శకం : ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్



మోడీ కృషి చేస్తున్నారు.

- రాబోయే కొద్ది కాలంలోనే భారత్ ప్రపంచంలో మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించబోతున్నది
- దేశంలో దాదాపు 10 కోట్ల మంది రైతులు ఉన్నారు.
- 1989 లో విదేశీ మరక ద్రవ్య నిలవల్తో పొలుచుకుంటే ఇప్పుడు 700 రేట్లు పెరిగింది.
- రైతులతో చర్చించి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలి.
- ప్రతి భారతీయుడు జాతీయ వాదంపై విశ్వాసం ఉంచాలి.



- మెదక్ జిల్లాలో సేంద్రియ వ్యవసాయం చేసిన రైతులు, గ్రామపంచాయతీ సభ్యులు నా ప్రత్యేక అతిథులు.. వారికి డిల్లీ లో ఆతిధ్యం ఇస్తున్నాను
- గామీణ ఆర్థిక వ్యవస్థ వికాసానికి లాల్ బహదూర్ శాస్త్రి, జై జావా న్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదంతో వాజ్ పాయ్, జై జావాన్, జై కిసాన్, జై విజ్ఞాన్, జై ఆను సందాన్ నినాదంతో ప్రధాని


మిగతా 5లో


## వన దుర్గ మాత సన్నిధిలో సీఎం రేవంత్ రెడ్డి

-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు






మిగతా 8లో


## మెదక్ చర్చితో తనకు విడదీయరాని అనుబంధం ఉంది

: ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి



- క్రిస్టమస్ వేడుకలు, మెదక్ చర్చి 100 సంవత్సరాల వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



- చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు
- మెదక్ చర్చిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన


మిగతా 4లో

# విజయవంతంగా ముగిసిన ఎబివిపి 43వ రాష్ట్ర మహాసభలు




సిద్దిపేట:మేజర్ న్యూస్:కార్య క్షేత్రంలో పనిచేస్తున్నంత సేపు విద్యార్థి పరిషత్ భావజాలాన్ని విద్యార్థి నాయకులలో జొప్పిస్తు జాతి పునర్నిర్మాణానికి పాటుపడాలని కోరారు ప్రజ్ఞా పరాండె. సిద్దిపేట జిల్లా కేంద్రంలో గత మూడు రోజులుగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 43వ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నారు.బుధవారం మూడోరోజు సభలో జనమంచి గౌరీ శంకర్ స్ఫూర్తి జ్ఞాపిక గా గౌరీజి యువ పురస్కారం అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేషనల్ లేబర్ ఇనిస్టిట్యూట్ న్యూఢిల్లీ చీఫ్ అడ్వైజర్ ప్రజ్ఞా పరాండె పాల్గొన్నారు.ఈసారి గౌరీజి యువ పురస్కారానికి ఎంపికైన హైదరాబాద్ కు చెందిన ప్రపూర్ణ,కిషోర్ దంపతులకు జ్ఞాపికను అందజేశారు ప్రజ్ఞా పరాండె. అనంతరం ప్రజ్ఞా పరాండె విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ గౌరీజీ యొక్క స్ఫూర్తిని,పనితనాన్ని మనం ప్రేరణగా తీసుకొని ముందుకు వెళుతూ సమాజంలో మంచి కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థి పరిషత్ ను ఒక సమాజ హిత విద్యార్థి సంఘం అని నిరూపించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.ఈ క్రమంలో కార్య క్షేత్రంలో పనిచేస్తున్నంత సేపు విద్యార్థి పరిషత్ భావజాలాన్ని విద్యార్థి నాయకులలో జొప్పిస్తు జాతి పునర్ నిర్మాణానికి పాటుపడాలని కోరారు.ఇదే క్రమంలో మన చదువును కెరియర్ ని కూడా అశ్రద్ధ చేయకుండా ఒక మంచి స్థానంలో ఉండే విధంగా చూసుకోవాలని విద్యార్థులకు సూచించారు.తన స్ఫూర్తి,పాలనా నైపుణ్యంతో అందరినీ ఆకట్టుకునే నైజం కలిగినటువంటి వ్యక్తి గౌరీజీ అని వారన్నారు.విద్యార్థి పరిషత్ కార్యకర్తల్లో ఆత్మీయ అనుబంధం చాలా అద్భుతంగా ఉంటుందని ప్రాంతం ఏదైనా రాష్ట్రం ఏదైనా కూడా ఏబీవీపీ లో పని చేసినటువంటి బంధం చాలా గొప్పదని ఎక్కువ కాలం పాటు వారు తమ సహచర్యాన్ని కొనసాగిస్తారని అన్నారు.కరోనా సమయంలో సైతం ఎబివిపి చేసినటువంటి సేవ అభినందనీయమని విద్యార్థుల సేవను అభినందించారు.

# బాధితున్ని పరామర్శించిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు

## ఖాళి బూడిదైన వాహనాలు

అక్బర్ పేట/ భూ%శీ%పల్లి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని వీరారెడ్డి పల్లి లో జీవనోపాధిని కొనసాగిస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్న గోల్కొండ ప్రైవేట్ పాఠశాలకు చెందిన వాహనాలకు ఈ నెల 24 న అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టడం తో విషయం తెలుసుకున్న ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు బుధవారం రోజున పాఠశాల కరస్పాండెంట్ రవి నీ పరామర్శించారు.అనంతరం ఖాళి బూడిదైన వాహనాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అష్ట కష్టాలు పడుతూ తనతోపాటు మరో కొందరు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ మారు మూల గ్రామంలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్న బడ్జెట్ పాఠశాల పై దుశ్చర్యలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చూస్తామని అన్నారు.బాదితునికి అన్ని రకాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం అహర్నిశలు కృషి చేస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం సేవ చేస్తున్న



పాఠశాలలను దెబ్బతీయడానికి ప్రయత్నించడం హేయమైన చర్య అని అన్నారు.బడ్జెట్ పాఠశాలల జోలికి వస్తె ఖబడ్దార్ అని హెచ్చరించారు.పరామర్శించిన వారిలో ట్రస్మా జిల్లా మాజీ అధ్యక్షులు సుభాష్, సభ్యులు మిద్దెల యాదగిరి, కేశవ రెడ్డి,సతీష్ రెడ్డి,ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# సీఎంకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

## - ఏడుపాయల వన దుర్గ భవానికి ప్రత్యేక పూజలు - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కొల్చారం మేజర్ న్యూస్: విజయవంతమైన సీఎం రేవంత్ రెడ్డి పర్యటన కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి సమీపంలో ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయానికి సీఎం రేవంత్ రెడ్డి దుర్గ భవాని ఆశీస్సులు పొందారుపోతం శెట్టిపల్లి నుండి దుర్గాభవాని ఆలయానికి వెళ్లే బ్రిడ్జి దారిలో ఎలిప్యాడ్ ఏర్పాటు చేసిన ప్రాంతంలో సీఎం వచ్చినటువంటి హెలిక్యాప్టర్ దిగడంతో సీఎం రేవంత్ రెడ్డి గురించి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రేవంత్ రెడ్డి అభిమానులు ఒక్కసారిగా కేకలు వేస్తూ ముందుకు పరిగెత్తారు సీఎం రేవంత్ రెడ్డి కనిపించడంతో రేవంతన్న జై రేవంతన్న అంటూ ఒక్కసారిగా కేరింతలు పెట్టారు నర్సాపూర్ కాంసెస్సీ కొల్చారం మండల కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డికి పూల బొకేలు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు ఏడుపాయల వన దుర్గ భవానికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం పలు అభివృద్ధి కాలిక్యుమాలకు శంకుస్థాపన నిర్వహించారు అక్కడ్నుంచి రోడ్డు మార్గం మెదక్ ప్రసిద్ధ చర్చి కి వెళ్లి ఆశీర్వాదాలు పొందారు పలు అభివృద్ధి పనులకు 750 కోట్ల పైచిలుకు పనులు .నిర్వహించారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజు రెడ్డి. ఆంజనేయులు గౌడ్.

సోమన్న గారి రవీందర్ రెడ్డి చిలుముల సీనియర్ నాయకులు ఇల్లు గారి శ్రీనివాస్ రెడ్డి సుహాసిని రెడ్డి కొల్చారం మండలం అధ్యక్షులు నాగుల గారు మల్లేష్ గౌడ్. మండల సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్ మండల జనరల్ సెక్రటరీ మహేశ్వర్ రెడ్డి అక్రమ్. ఆశన్న గారి శ్రీశైలం. చింతల బాలరాజ్. చౌరి గారి నర్సింలు. గొల్ల కృష్ణయ్య. గోవర్ధన్. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు.

# అక్రమంగా ఏర్పాటు చేసిన పరిశ్రమపై చర్యలకు గ్రామస్తుల వినతి

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామ శివారులోని సర్వేనెంబర్ 286 లో అక్రమంగా కొనసాగుతున్న బ్యాటరీ రీసైక్లింగ్ కెమికల్ పరిశ్రమ పనులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు పనులు జరుగుతున్న చోట ఆందోళన చేపట్టారు. పరిశ్రమ నుండి విడుదలయ్యే రసాయన వ్యర్థాలు నేరుగా చెరువులు కుంటలలో చేరి పంటలు, పశువులు తాగడానికి పనికిరాకుండా పోతాయని దిగులు చెందుతున్నారు. ఇప్పటికే పరిశ్రమను నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ చేసిన పరిశ్రమ కొనసాగించడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పనులు నిలిపివేసేలా రెవెన్యూ యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తూ తాసిల్దారును నివేదించారు.కార్యక్రమంలో రాళ్లకత్వ గ్రామస్తులు పాల్గొన్నారు.



# బిజెపి గ్రామస్థాయి బూత్ అధ్యక్షుల ఎన్నిక



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్: దూల్మిట్ట మండలంలోని పలు గ్రామాలలో మండల సభ్యత్వ ప్రముఖ ఇంచార్జ్ కోడెం యాదగిరి ఆధ్వర్యంలో బుధవారం భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షుల ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ నాయక్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు తర్వాత బిక్షపతి నాయక్ లో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని రెడ్యా నాయక్, కూటిగల్, హనుమ తండా, కొండాపూర్, బెక్కల్, తోర్నాల, దూల్మిట్ట, లింగాపూర్ గ్రామాలకు చెందిన ధరావత్ శ్రీనివాస్, శ్రీరాముల భరత్, ఓకే నరసింహులు, కే నీరజ, బొల్లు సుధాకర్, శివరాత్రి సంపత్, కోళ్ల పరుశరాములు, గుంటిపల్లి రమేష్, గుంటుపల్లి నగేష్, నా రోజు రమేష్, లను గ్రామస్థాయి బూత్ అధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుండి పార్టీని పటిష్టం చేయాలని సంస్థగత గ్రామస్థాయి బూత్ కమిటీలను వేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలను పార్టీ నాయకులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ కు ఢీకొని వ్యక్తి మృతి



పుల్కల్ మేజర్ న్యూస్‌బీ ఉమ్మడి మండల పరిధిలోని గంగోజిపేట గ్రామ శివారులో రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు బైక్ పై వెళ్తూ గుద్దుకొని చనిపోయిన సంఘటన జరిగింది పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ కథనం ప్రకారం దేవుని మల్లేశం తండ్రి దేవుని సంగయ్య వయసు 57 సంవత్సరాలు గ్రామం శివంపేట చౌటుకూరు మండలం 24 డిసెంబర్ 2024 నాడు రాత్రి 12 గంటల సమయంలో మల్లేశం కుమారుడైన హరీష్ కుమార్ 23 సంవత్సరాలు తన ఎఫ్ జెడ్ బైక్ నంబర్ టిఎస్ 15 ఈఎం 0766 గల దానిపై రాత్రి అందాజు 12 గంటలకు పుల్కల్ నుంచి బయలుదేరి శివంపేటకు వస్తూ దారి మధ్యలో గంగోజిపేట గ్రామ శివారులో ట్రాన్స్ఫార్మర్ గిన్నెను గుద్దుకొని తలకు మరియు ఇతర ప్రదేశంలో బలమైన గాయాలు రక్తస్రావం ఎక్కువ కావడం వల్ల వెంటనే అతని 108 ద్వారా సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మరణించడం జరిగింది. దీనిపైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ పాటిల్ క్రాంతి కుమార్ తెలిపారు.

# మూర్ఛ వచ్చు పడిపోయాను వ్యక్తి



కొల్చారం మేజర్ న్యూస్: ఏడుపాయల వనదుర్గ భవాని దర్శనానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఎలిప్యాడ్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి రావడంతో రేవంత్ రెడ్డి అభిమానులు ఒక్కసారిగా సీఎంను చూడడంతో సంతోషంతో ఎలిఫెంట్ సమీపం వద్దకు పరుగులెత్తారు కోడిపల్లి మండలం రైలాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి కూడా పరిగెత్తడంతో ముచ్చవచ్చి పడిపోయారు అక్కడే ఉన్న పోలీస్ అధికారులు 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు,

## విశ్వమానవాళికి ఏసుక్రీస్తు బోధనలు ఆదర్శనీయం : రాష్ట్ర కార్మిక నాయకుడు వి.వరప్రసాద్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలో సెమీ క్రిస్మస్ వేడుకలను పలు చర్చిలలో వైభవంగా నిర్వహించారు.విద్యుత్ దీపాల వెలుగులో చర్చిలను అందంగా అలంకరించారు.గాంధీనగర్, పోచమ్మ బస్తి, మల్లన్న బస్తీ, బీసీ కాలనీల'లోని చర్చిలలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విశ్వ మానవాళికి క్రీస్తు బోధనలు ఆదర్శనీయమన్నారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి సందేశాన్ని లోకానికి అందించడం జరుగుతుందన్నారు.మానవాళిపై కరుణామయుడి దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పాస్టర్'లతో కలిసి కేక్ కట్ చేశారు. ఏసు జీవిత గాధ పై చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా క్రైస్తవ సంఘం ప్రతినిధులు వరప్రసాద్ రెడ్డి'ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సింహా రాజు, యువజన నాయకులు ప్రవీణ్ రెడ్డి, దిగంబర్, నవీన్, ఆయా చర్చిల పాస్టర్లు, జో బాబు ఫాస్టర్, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, మహిళలు, చిన్నారులు, స్థానికులు పాల్గొన్నారు.

# జమిలీఎన్నికలు అనర్థదాయకం

### జాతీయ మాల మహానాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో చేర్మెన్ ర్యాకం శ్రీరాములు



దుబ్బాక ఆర్సి. సూర్య మేజర్ న్యూస్: దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొన్నాళ్ళ వరకు అయిదేళ్లకోసారి జమిలీ ఎన్నికలు జరిగినా ప్రజాస్వామ్య విలువలు పూర్తిగా విఫలం కావడం వలన దేశ రాష్ట్ర స్థానిక ప్రభుత్వా లకు నిరంతర ప్రజా స్వామ్య ఎన్నికలు ఎప్పటికప్పుడు జరుపుకుంటున్న వ్యవస్థగా వుందని జాతీయ మాల మహానాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో చేర్మెన్ ర్యాకం శ్రీరాములు పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా ఒకే సారి ఎన్నికలు పూర్తి చేయాలనుకోవడం అరంభంలో సాధ్యం అయినట్టుగా భవిష్యత్తు ఎన్నికలు కూడా అదే తీరుగా జరిగే అవకాశం వుండదన్నారు. మధ్యలో ప్రభుత్వం పడిపోయిన సందర్భంలో ఎన్నికలకు వెళ్ళాల్సి వస్తే మిగిలిన గడువుకు మాత్రమే ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నా రు. జమిలీ అనేది మధ్యంతర ఎన్నికలు వస్తే దేశ వ్యాప్తంగా స్థానిక సంస్థల స్వపరిపాలన నిర్ధిష్టంగా లేదని 1993 లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏడాదికి 4సార్లు గ్రామసభ తప్పని సరి చేసినప్పటికీ అమలు చేయకుండా వాటి హక్కులు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల చేతుల్లో పెట్టుకున్నాయని ఎన్నికలు వున్నా లేకున్నా దేశవ్యాప్తంగా గ్రామాలు పట్టణాలు నగరాల్లో ప్రజలతో వార్డు కమిటీలు డివిజన్ కమిటీలు ఏర్పాటు చేసి ప్రజా వాణి నిర్ణయాలు అజెండాగా అమలు చేయాల్సి వుండగా వాటిని పూర్తిగా అమలు చేయకుండా 75 గణతంత్ర దినోత్సవాలు పూర్తి చేసుకున్న తరుణంలో స్థానిక ప్రభుత్వాల పాలన జమిలీ కారణంగా మారే ధోరణి వుంటుందన్నా రు. పార్టీఫిరాయింపు లతో ఆర్థికనేరగాళ్ళతో అలవిమాలిన తనంగా నిండిపోతున్న చట్ట సభలు జమిలీతో మరింత నేతిబీర అవుతాయని జాతీయ మాల మహానాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో చేర్మెన్ ర్యాకం శ్రీరాములు పేర్కొన్నారు.లోక్ సభలో 542/233 రాజ్యసభలో 234/108 స్థానాలు కలిగిన కేంద్ర ప్రభుత్వం జమిలీకి తెరతీయడం క్రియాశీలక రాజకీయ శిరచ్ఛేదంగా వుందన్నారు. ప్రాంతీయ పార్టీల ఉనికి పూర్తిగా దెబ్బతినే ప్రమాదం వుంటుందన్నారు. దేశంలో ఏదో ఒక జాతీయ పార్టీకి కొమ్ము కాయాల్సిన దుస్థితి స్థానిక ప్రభుత్వాల వరకు ఈ చీడ దాపురిస్తుందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి బీటలు వారే అప్రజాస్వామిక విధానాలు జమిలీ వ్యవస్థలో ఎదు-రవుతాయన్నారు. ప్రపంచంలో 40కోట్ల జనాభా కలిగిన కెనడా 10కోట్ల జనాభా కలిగిన స్వీడన్ దేశాల్లో తప్ప మరెక్కడా జమిలీ నిర్వహణ లేదన్నారు. 142కోట్ల జనాభా కలిగిన భారత దేశంలో నిరంతర ప్రజాస్వామ్య ప్రక్రియ నిర్వహణ లేకుంటే నియంతృత్వ పోకడలు ఏర్పడి వినాశనానికి దారి తీస్తాయన్నారు.

## వాజపాయ్ గారి సేవలు చిరస్మరణీయం..

### పేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్: దివంగత మాజీ ప్రధాని.. భారతరత్న.. అటల్ బిహారీ వాజ్ పాయ్ గారి సేవలు చిరస్మరణీయమని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వాజ్ పాయ్ శతజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఇవాళ అర్పించారు.. అటల్ బిహారీ వాజ్ పాయ్ సమర్థవంతంగా సుస్థిర అభివృద్ధి ధ్యేయంగా ప్రధానమంత్రిగా సేవలు అందించారని గుర్తు చేశారు.. ఆయన హయాంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు.. ఆయన స్ఫూర్తితో ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు.. నాయకులు శ్రావణ్ కుమార్.. మంగళి కృష్ణ.. బొగుడాల కృష్ణ.. ఆంజనేయులు వెంకటేశం ఆయా గ్రామాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పురపాలికలో స్వచ్ఛతకే అధిక ప్రాధాన్యం

### మున్సిపల్ కమిషనర్ కే రమేష్ కుమార్



దుబ్బాక ఆర్సీ సూర్య మేజర్ న్యూస్:దుబ్బాక పురపాలికలో స్వచ్ఛతకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణతో పాటు వార్డుల్లో వేధిస్తున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పురపాలిక కమిషనర్ కే.రమేష్ కుమార్ తెలిపారు.దుబ్బాక పురపాలికలోని లచ్చపేట శివారులో ఉన్న డిఆర్సిసి కేంద్రాన్ని ఆయన సందర్శించి తడి-పొడి చెత్త సేకరణ వాటి నిర్వహణపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి ఆర్ సి సి కేంద్రంలో తడి-పొడి చెత్తను వేరు చేసి వాటి ద్వారా సేంద్రీయ ఎరువులను తయారు చేసే ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. వార్డుల్లోని ప్రజలు ఇళ్లల్లో ఉండే తడి-పొడి చెత్తను విడివిడిగా చేసి చెత్త సేకరణ వాహనాలకు అందించాలని సూచించారు. పరిసరాల్లో బహిరంగ ప్రదేశాల్లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను వేయకుండా కేవలం చెత్త సేకరణ వాహనాల్లో మాత్రమే వేసి స్వచ్ఛ దుబ్బాకకు ప్రజలు సహకరించాలని కోరారు. ఆయన వెంట పురపాలిక సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ దిలీప్ పురపాలక సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్

### అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



దుబ్బాక ఆర్సి. సూర్య మేజర్ న్యూస్: మేడ్చల్ మల్కాజ్ గిరి గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాదులో శాలువాతో సత్కరించిన శుభాకాంక్షలు తెలిపిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. ఈ సందర్భంగా పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ కుతుబ్లాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గా నాతోపాటు పనిచేసి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినందుకు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం రాజిరెడ్డి పరశురాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంజీరా సేవా సమితి అధ్యక్షులు మేంగర్తి సుధాకర్



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో క్రిస్మస్ పర్వదినాన కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంజీరా సేవా సమితి అధ్యక్షులు మేంగర్తి సుధాకర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నీరుపేదలకు చీరలతో పాటు గత పది సంవత్సరాల నుండి ఉమ్మడి జిల్లాలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని ఇక ముందు నీరు పేదలకు తనకు తగినంత సహాయ సేవ కార్యక్రమాలు చేయడానికి వెనుకాడనని ఆయన పేర్కొన్నారు రామయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో నిరుపేదలకు సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తన వంతు సహాయ సహకారాలు అందించడంలో వెనుకాడనని అదేవిధంగా లక్ష్మాపూర్ గ్రామంలో త్వరలో మంజీర సేవా సమితి ఆధ్వర్యంలో మినీ లైబ్రరీ ఏర్పాటు చేస్తానని లైబ్రరీ ఏర్పడుతో నిరుద్యోగులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



రేగోడు సూర్య మేజర్ న్యూస్' ఘనంగా క్రిస్మస్ వేడుకలను బుధవారం రేగోడు మండలంలోని తాట్ పల్లి లోప్రత్యేక ప్రార్థనలు చేసి, కేక్ కట్ చేసి ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. లింగంపల్లి మాజీ ఎంపిటిసి సుజాత , మాజీ ఏఎంసి డైరెక్టర్ శ్రీనివాస్ మరియు సంఘ సభ్యులు తన స్వగ్రామంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకొని కులమతాలకు అతీతంగా పండగ శుభాకాంక్షలు తెలియజేసినట్లు పేర్కొన్నారు.

## వైభవంగా జరిగిన క్రిస్మస్ ఆరాధనలు




సంగారెడ్డి మేజర్ న్యూస్ : పోతిరెడ్డి పల్లి చౌరస్తా లోని రాత్ చర్చిలో ఏసుప్రభు జన్మదినాన్ని పురస్కరించుకుని క్రిస్మస్ వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. ఈ ప్రత్యేక పండుగలు భక్తులు వందలాదిగా వచ్చి దేవుని మహిమ పరిచారు. ప్రత్యేక కార్యక్రమాలు, చిన్న పిల్లల నాటికలు, యవనస్తుల డ్యాన్సులు, క్రిస్మస్ క్యారల్స్ భక్తులను ఎంతగానో ఉత్తేజపరిచే రంగురంగుల కళలతో క్రిస్మస్ డెకరేషన్ మందిరమును ఎంతో చక్కగా అలంకరించగా ప్రజలు మందిరాన్ని చూసి సంతోషించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా డిఆర్ఓ పద్మజారాణి, కాంగ్రెస్ ప్రతినిధులు తోపాజి అనంత కిషన్ తదితరులు విచ్చేశారు. వారు ప్రత్యేక శుభములు సంఘమునకు తెలియజేశారు. ఎంతో విజయకరంగా ఈ కార్యక్రమంలో జగడమే కాకుండా సంవత్సరాంతపు ప్రార్థనలకు సంఘం సిద్ధపడుతుందని పాస్టర్ ఏసు పాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక ప్రార్థనలకు 31 వ తారీకు వాచ్ నైట్ సర్వీస్ కు వందలాదిగా భక్తులు తరలి రావాలని ఆహ్వానించారు.

# మెదక్ చర్చితో తనకు విడదీయరాని అనుబంధం ఉంది

## : ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి

● క్రిస్టమస్ వేడుకలు, మెదక్ చర్చి 100 సంవత్సరాల వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ● చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు ● మెదక్ చర్చిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన









మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి:మెదక్ చర్చితో తనకు విడదీయరాన్ని అనుబంధం ఉందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం మెదక్ సిఎస్ఐ లో జరిగిన క్రిస్టమస్ వేడుకలు చర్చి ఏర్పాటై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరిగిన శతాబ్ది వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ లు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భక్తులను ఉద్దేశించి మాట్లాడారు.మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలు ఘనంగ నిర్వహించుకోవడం సంతోషం గా ఉందన్నారు. ప్రజలందరికి భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.వందేళ్ళు పూర్తి చేసుకుని మెదక్ చర్చి ఒక గొప్ప దేవాలయంగా గుర్తింపు పొందింది అన్నారు.అలాంటి చర్చి అభివృద్ధికి అవసరమైన నిధులు మా ప్రభుత్వం విడుదల చేసింది అన్నారు. ఈ చర్చికి తనకు గొప్ప అనుబంధం ఉంది అని పీసీసీ అధ్యక్షుడుగా ఇక్కడికి వచ్చి ఏసుక్రీస్తు ఆశీస్సులు తీసుకున్నానని అప్పుడు జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తాను వచ్చే ఏడు ముఖ్యమంత్రి హెూదాలో చర్చికి రానున్నట్లు ఆరోజే తెలిపిన తెలిపినట్లు గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం శతాబ్ది ఉత్సవాలతో పాటు భక్తులతో క్రిస్మస్ జరుపుకోవాలనే ఇవాళ ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో దళిత, గిరిజన క్రైస్తవులకు అత్యధిక లబ్ది జరుగుతుందన్నారు. పేదలకు అందించే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లోనూ వారికి ఎక్కువ మంది లబ్ధి పొందుతున్నట్లు తెలిపారు. ఆనాడు క్రిస్టియన్ మెషినరీలు విద్య, వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించినట్లు తెలిపారు.ఆ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ ని తీసుకొచ్చింది అన్నారు.ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు చేపట్టినట్లు తెలిపారు.మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుంది అన్నారు.అందులో భాగంగా 2918.50 లక్షలతో మెదక్ చర్చి లో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్మ, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి ,ఎల్లారెడ్డిఎం ఎల్ ఏ మదన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ రఘోత్తమ రెడ్డి, శాసనసభ్యులు మదన్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

# సృజనాత్మకతతోనే వాస్తుశిల్పులుగా రాణించగలరు

## సెయింట్ ఆంథోని విద్యార్థులకు గీతం ఆర్కిటెక్చర్ అధ్యాపకుల ఉద్బోధ







పటాన్ చెరు మేజర్ న్యూస్..సృజనాత్మకతతోనే వాస్తుశిల్పులుగా రాణించగలరని, విభిన్న యోచనే ఈ రంగంలో అత్యున్నత శిఖరాలను ఆధిరోహించడానికి దోహదపడుతుందని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆధ్యాపకులు అభిప్రాయపడ్డారు. సెయింట్ ఆంథోనీ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం గీతంను సందర్శించారు. స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఇన్ ఛార్జి డైరెక్టర్ బందన్ కుమార్ మిశ్రా నేతృత్వంలోని అధ్యాపక బృందం అసిస్టెంట్ ప్రొఫెసర్లు స్నిగ్రా రాయ్, అభిషేక్ సింగ్ వారితో సమావేశమై, సృజనాత్మక ప్రాజెక్టుల యొక్క సమగ్ర అవలోకాన్ని ఆ విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పలు ఆకర్షణీయమైన ప్రదర్శనలను అందించి, నిర్మాణ విద్యలో గీతం వినూత్న విధానాలను ఆవిష్కరించారు. ఆ తరువాత, అంథోని విద్యార్థులు ఎగ్జిబిషన్ హాల్, మెటీరియల్ మ్యూజియంలను సందర్శించారు. చివరగా సెమినార్ హాలులో వారికి ఆర్కిటెక్చర్ విద్యపై మరింత అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం విద్య, సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించడంలో గీతం నిబద్ధతను తెలియజేయడమే గాక, భవిష్యత్తులో ఆర్కిటెక్చర్ విద్యను అభ్యసించాలని అనుకునేవారిని ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు మిశ్రా వివరించారు. తాము ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని విశ్వసిస్తామని, వారి ప్రతిభ, ఆకాంక్షలను పెంపొందించే వాతావరణాన్ని అందించడానికి అంకితభావంతో కృషిచేస్తున్నట్టు ఆయన చెప్పారు.అర్కిటెక్చర్ విద్యలో అగ్రగామిగా గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ పాత్రను, రేపటి వాస్తుశిల్పులను రూపొందించడంలో దాని అంకితభావాన్ని ఈ కార్యక్రమం నొక్కిచెప్పింది.

# ఘన స్వాగతం పలికిన మెదక్

## జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల కేంద్రం తునికి గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రకృతి మరియు సేంద్రియ రైతు సమ్మేళనం లో పాల్గొనడానికి విచ్చేసిన దేశ ఉప రాష్ట్రపతి జగదీప్ దన్కర్ మరియు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ లను మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు.

# కేంద్ర ప్రభుత్వం సేంద్రీయ వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత

## రైతులందరూ సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టాలి

## ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్





కౌడిపల్లి మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయంపై అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందుకు రైతులు సేంద్రియ సాగు వ్యవసాయంపై అధిక దృష్టి పెంచాలని దేశ ఉపరాష్ట్రపతి జగదీష్ ధన్కడ్ అన్నారు. మెదక్ జిల్లా కౌటిపల్లి మండలంలోని తునికి గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రకృతి సేంద్రీయ వ్యవసాయ రైతు సమ్మేళనంలో పాల్గొన్న సందర్భంగా అన్నారు. సేంద్రియ ఎరువులు రైతులు స్వయంగా తయారు తయారు చేసుకోవడం మంచి విషయం అన్నారు. రైతులు ఏర్పాటుచేసిన సేంద్రీయ పంటల స్టాల్స్ లను, సేంద్రీయ ఎరువులతో పండించిన కూరగాయలను పండ్లను పరిశీలించారు ఈ విషయమై సమ్మేళనంలో పాల్గొన్న రైతులను సేంద్రీయ పంట సాగు విషయాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం మహిళ రైతులు, గిరిజన మహిళలతో కలిసి నృత్యాలు చేశారు. సేంద్రియ వ్యవసాయ సమ్మేళనంలో 500 కుటుంబాలు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పేర్కొన్నారు. రైతులు సేంద్రియ సాగు దిశగా అడుగులు వేస్తున్నారని, రసాయనిక సాగును క్రమ క్రమంగా తగ్గిస్తున్నారన్నారు. ఈ దిశగా ఏకలవ్య కేవికే సంస్థ మేలైన సహకారం అందిస్తుండడం పట్ల అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత సేంద్రియ సాగు విస్తృత పరచేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేవికేలో 43,337 మంది పురుషులు, 16,937 మంది మహిళా రైతులు సభ్యులుగా ఉండటం గోప్ప విజయమన్నారు. సేంద్రియ సాగు పొత్సహించేందుకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. సేంద్రియ వ్యవసాయంలో అత్యవసర ఇన్పుట్స్ను కల్పించుటకు కేవికే సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, పదేళ్లలో ఎంతో మార్పు వచ్చిందని గుర్తు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# ఈ ఊరు చిన్నది కాదు, నాకు మార్గ దర్శకం

## : ఉప రాష్ట్రపతి జగదీప్ థన్కర్

● మెదక్ జిల్లాలో సేంద్రియ వ్యవసాయం చేసిన రైతులు, గ్రామపంచాయతీ సభ్యులు నా ప్రత్యేక అతిథులు.. వారికి డిల్లీ లో ఆతిధ్యం ఇస్తున్నాను ● గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వికాసానికి లాల్ బహదూర్ శాస్త్రి, జై జావా న్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదంతో వాజ్ పాయ్, జై జావాన్, జై కిసాన్, జై విజ్ఞాన్, జై ఆను సందాన్ నినాదంతో ప్రధాని మోడీ కృషి చేస్తున్నారు. ● రాబోయే కొద్ది కాలంలోనే భారత్ ప్రపంచంలో మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించబోతున్నది ● దేశంలో దాదాపు 10 కోట్ల మంది రైతులు ఉన్నారు. ● 1989 లో విదేశీ మరక ద్రవ్య నిలవల్తో పొలుచుకుంటే ఇప్పుడు 700 రేట్లు పెరిగింది. ● రైతులతో చర్చించి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలి. ● ప్రతి భారతీయుడు జాతీయ వాదంపై విశ్వాసం ఉంచాలి.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికిలోని కృషి విజ్ఞాన కేంద్రానికి హెలికాప్టర్ చేరుకున్న ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్, ఆయన సతీమణి డాక్టర్ సుదేశి దన్ కర్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు.ముందుగా కృషి విజ్ఞాన కేంద్రంలో మొక్క నాటిన ఉప రాష్ట్రపతి, అక్కడే ఏర్పాటు చేసిన సేంద్రియ ఎరువులకు సంబంధించిన స్టాల్స్ పరిశీలించారు.. అనంతరం కేవికే లోని వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు.ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయ సాగు పై దాదాపు 800 మంది రైతులతో ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపరాష్ట్రపతి. సేంద్రియ వ్యవసాయ సాగు






పద్ధతులపై పలువురు రైతులతో ముచ్చటించిన ఉప రాష్ట్రపతి, గవర్నర్. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ మాట్లాడుతూ..మెదక్ జిల్లాలో 655 మంది రైతు కుటుంబాలు సేంద్రియ సేద్యం చేపట్టి దేశంలోనే చరిత్ర సృష్టించారు.వీళ్లంతా మూడు రోజుల పాటు డిల్లీలో నాకు అతిథులుగా రావాలి.ఈ ఊరు చిన్నది కాదు, నాకు మార్గ దర్శకం.మెదక్ జిల్లాలో సేంద్రియ వ్యవసాయం చేసిన రైతులు, గ్రామపంచాయతీ సభ్యులు నా ప్రత్యేక అతిథులు.. వారికి డిల్లీ లో ఆతిధ్యం ఇస్తానని ఉపరాష్ట్రపతి అన్నారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వికాసానికి లాల్ బహదూర్ శాస్త్రి, జై జావాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదంతో వాజ్ పాయ్, జై జావాన్, జై కిసాన్, జై విజ్ఞాన్, జై ఆను సందాన్ నినాదంతో ప్రధాని మోడీ కృషి చేస్తున్నారు.రాబోయే కొద్ది కాలంలోనే భారత్ ప్రపంచంలో మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించబోతున్నది.2001 లో అప్పటి ప్రధాని వాజ్ పాయ్ నేతృత్వంలో కిసాన్ దివస్ ను ప్రకటించారు. త్వరలో రజతోత్సవం జరుపుకోబోతున్నది. దేశంలోని 730 పై చిలుకు కృషి విజ్ఞాన కేంద్రాలు, 150 పై చిలుకు ఐకార్



సంస్థలు ఈ వేడుకల్లో భాగస్వాములు కావాలి.భారత ఆర్థిక వ్యవస్థలో రైతుల భాగస్వామ్యం ఉంటేనే దేశం పురోభివృద్ధి చెందుతుంది.దేశంలోని ఇంధన, సహజ వనరులను అవసరం మేరకే వినియోగించుకోవాలి.గ్రామీణ వ్యవస్థలో తమ గ్రామాల్లో పండించిన పండ్లు, కూరగాయలను ఒక యూనిట్ గా ఏర్పాటు చేసుకుని అక్కడే వినియోగించుకోవాలి.ఆ ప్రాంతంలోనే విక్రయిస్తే ఆ గ్రామ వ్యవస్థ ఆర్థికంగా బాగుపడుతుంది.దేశంలో అనేకమంది వ్యవసాయ శాస్త్రవేత్తలు ఉన్నా అనుకున్న విధంగా సాగులో మార్పులు రావడం లేదు.దేశంలో దాదాపు 10 కోట్ల మంది రైతులు ఉన్నారు.. ప్రభుత్వం కల్పించే సంక్షేమ ఫలాలు రైతులకు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యతను మరవద్దు.ప్రభుత్వ విద్యుత్ సబ్సిడిలపై ఆధారపడకుండా సోలార్ ఎనర్జీ పై రైతులకు అవగాహన కల్పించాలి అని భారత దేశ రైతులు సాగులో ప్రపంచంలోనే శ్రేష్టమైన రైతులుగా ఎదిగేందుకు కెవికే, ఐకార్ లు కృషి చేయాలి.గాంధీజీ స్వదేశీ నినాద స్ఫూర్తితో ప్రధాని మోడీ ఫోకల్ ఫర్ లోకల్ పిలుపునిచ్చారు.1989 లో విదేశీ మరక ద్రవ్య నిలవల్తో పొలుచుకుంటే ఇప్పుడు 700 రేట్లు పెరిగింది.రైతులతో చర్చించి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలి. ప్రతి భారతీయుడు జాతీయ వాదంపై విశ్వాసం ఉంచాలి. అని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్, అన్నారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



మాట్లాడుతూ..ఆర్గానిక్ సాగు చేస్తున్న 800 మంది రైతులు ఈ సమ్మేళనంలో పాల్గొనడం ఆనందంగా ఉంది. రైతులు మళ్ళీ ఆర్గానిక్ సాగు దిశగా అడుగులు వేస్తున్నారు.రసాయనిక సాగును క్రమక్రమంగా తగ్గిస్తున్నారు.ఏకలవ్య కేవికె సంస్థ ఆర్గానిక్ సాగు దిశలో రైతులకు మేలైన సహకారం అందిస్తున్నదడం పట్ల అభినందించారు.రాబోయే రోజుల్లో మరింతగా ఆర్గానిక్ సాగు విస్తృతికి కృషి అవసరం.గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన గ్రంథాలయ చైర్మన్ సుహాసినిరెడ్డి



కౌడిపల్లి మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లా తెలంగాణలో అతిపెద్ద దేవాలయం ఏడుపాయల వన దుర్గామాత దర్శించుకున్న సందర్భంగా మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు చంద్రం కృష్ణ గౌడ్ తోపాటు మండల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వధువివాహానికి పుస్తే మట్టెల వితరణ



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట్ మండల పరిధిలోని ఖాసిం పూర్ తాండ గ్రామానికి చెందిన ధరావత్ అనిత విట్టల్,ల కుమార్తె మమత ,వివాహానికి బుధవారం గ్రామస్తుడు నిజాంపేట మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు లౌడ్యా రామచందర్ నాయక్. చేతుల మీదుగా వధువు కుటుంబ సభ్యులకు పుస్తే మట్టేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్ సింగ్ నాయక్, మైపాల్, రాజు, భాస్కర్ ,శ్రీకాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో

### పాల్గొన్న పులి మామిడి రాజు





సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని పాతకేరి, ఈశ్వర మందిర ఆలయ సమీపం నందు నూతనంగా నిర్మించిన నూతన గృహప్రవేశంనకు ముఖ్యతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు విచ్చేసి బాంచ భారతమ్మ, రాములు కుటుంబ సభ్యులకు నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్, (13వ ) వార్డు కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, దీపక్ బజాజ్, చాపల హన్మంతు, మునిపల్లి రమేష్, తాలెల్మ రాము, శ్రీనివాస్ ముదిరాజ్, బాంచ సతీష్, రాజేష్, నీలి శ్రీనివాస్, అనిల్, వెంకట్, వేణు, సోమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విల్సన్ నోటా, క్రిస్మస్ మాట.! - సంగారెడ్డిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సంగారెడ్డి మేజర్ న్యూస్ : ఏసుక్రీస్తు పుట్టిన రోజునే సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ వేడుకలు జరుపుకున్నారు. సంగారెడ్డి నివాసి, 'జాన్ విల్సన్' తో పండగ సందర్భంగా చక్కటి వివరాలు తెలియచేస్తూ... జీసస్ జన్మించి నేటికి రెండు వేల ఏళ్లు దాటినా కరుణామయుడుగానూ, దయామయుడుగానూ క్రైస్తవులతో ఆరాధనలను అందుకుంటున్నారని తెలిపారు. 2 వేల ఏళ్ల కిందట రోమ్ సామ్రాజ్యాన్ని పాలించే ఆగస్టస్ సీజర్ తన రాజ్యంలో ఎంత మంది జనాభా ఉన్నారో లెక్కించారని, సులభంగా ఈ లెక్కలు సేకరించడానికి వీలుగా ప్రజలందరూ ఎవరి స్వగ్రామాలకు వాళ్లు డిసెంబరు 25 తేదీలోగా చేరుకోవాలని ఆజ్ఞాపించాడని తెలిపారు. అదే సమయంలో రోమన్ సామ్రాజ్యంలోని నజరేతు పట్టణంలో ఉండే మేరీతో జోసెఫ్కు పెళ్లి కుదిరిందని చరిత్రలోని విషయాలను తెలియచేసారు. ఒక రోజున మేరీకి గాబ్రియేల్ అనే దేవదూత కలలో కనబడి 'ఓ మేరీ! నీవు దైవానుగ్రహం పొందావు. కన్యగానే గర్భం దాల్చి ఓ కుమారునికి జన్మనిస్తావు.. అంతే కాదు పుట్టే బిడ్డకు ఏసు అని పేరు పెట్టాలని, అతడు దేవుని కుమారుడు' అని తెలియజేసింది. ఏసు అంటే రక్షకుడు అని అర్థం. దేవదూత చెప్పిన విధంగానే మేరీ గర్భం దాల్చింది. ఈ విషయం తెలిసిన జోసెఫ్ ఆమెను వివాహం చేసుకోరాదని నిర్ణయించుకున్నాడు. అయితే ఒక రోజు రాత్రి కలలో అతనికి దేవదూత కనపడి 'మేరీని నీవు విడిచిపెట్టవద్దు. ఆమె భగవంతుని వరంతో గర్భవతి అయింది. కాబట్టి ఆమెకు పుట్టే కొడుకు దేవుని కుమారుడు. తనను నమ్మిన ప్రజలందరిని వాళ్ల పాపాల నుంచి రక్షిస్తాడు' అని పలికిందని అన్నారు, జోసెఫ్ దైవాజ్ఞను అనుసరించి మేరీని ప్రేమతో ఆదరించాడు. ఇక, రాజాజ్ఞ ప్రకారం జోసెఫ్, మేరీలు తమ స్వగ్రామమైన బెత్లేహామ్కు బయలుదేరారు. అయితే, వారు అక్కడకు చేరుకునేసరికి ఉండటానికి వసతి దొరకలేదు. చివరకు ఒక సత్రం యజమాని తన పశువుల పాకలో వారికి ఆశ్రయం కల్పించాడు. అక్కడే ఏసుకు మేరీ జన్మనిచ్చింది. ఆ రాత్రి ఆ ఊరికి పక్క పొలాల్లో కొంతమంది తమ గొర్రెల మందలకు కాపలా కాస్తున్నారు. ఆ సమయంలో ఆకాశం నుంచి ఒక దేవదూత వారి ముందుకు దిగి వచ్చాడు.




ఆ దూత చుట్టూ వెలుగులు ప్రసరించడంతో గొర్రెల కాపర్లు భయపడ్డారు. 'మీరు భయపడకండి, ఒక సంతోషకరమైన శుభవార్తను తెలియజేయడానికి ఇక్కడకు వచ్చాను.. ఈ రోజు బెత్లెహెమ్లోని ఓ పశువుల పాకలో లోక రక్షకుడు పుట్టాడు, ఆయనే మీ అందరికీ ప్రభువు... ఒక పసికందు గుడ్డల్లో చుట్టి, పశువుల తొట్టిలో అమ్మ పొత్తిళ్లలో పడుకుని ఉంటాడని, ఇవే మీకు ఆనవాళ్లని, అతడే లోకరక్షకుడు' అని చెప్పాడు. గొర్రెల కాపర్లతో ఈ విషయం గురించి చెబుతుండగానే ఆ ప్రాంతమంతా ఆకాశం నుంచి దిగివచ్చిన దేవదూతలతో నిండిపోయింది. అలా అక్కడకు వచ్చిన దేవదూతలు దేవుని స్తుతిస్తూ గీతాలు పాడి మాయమయ్యారు. గొర్రెల కాపరులు హుటాహుటిన దేవదూత చెప్పిన పశువుల పాకను చేరుకున్నారు. అక్కడ పశువుల తొట్టిలో పడుకొని ఉన్న శిశువుతోపాటు మేరీ, జోసెఫ్లను చూశారు. దేవదూత తమకు చెప్పిన విషయాన్ని వారు అందరికి తెలియజేశారు. అలా రెండు వేల సంవత్సరాల కిందట డిసెంబరు 24 న అర్ధరాత్రి 12 తర్వాత జీసస్ జన్మించాడు. అంటే డిసెంబరు 25న జన్మించడంతో ఆ రోజునే క్రిస్మస్ జరుపుకుంటారు అని క్రిస్మస్ పండుగ పూర్తి వివరాలు 'జాన్ విల్సన్' తెలిపారు.

# నిజాంపేట మండల వ్యాప్తంగా బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు

రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలోని గ్లోరీ పెంట గోస్టల్ చర్చ్ పాస్టర్ రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుక సంబరాలను ఘనంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ బంధువుల మధ్య క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నామని. గత 20 సంవత్సరాల నుండి క్రైస్తవ భక్తి కార్యక్రమాలను గ్రామంలో నిర్వహిస్తున్నామని అలాగే గ్రామంలోని వితంతులకు వస్త్రాలు పంపిణీ చేశామన్నారు. అలాగే క్రైస్తవ దినమును గుర్తించి మెదక్ సిఎస్ఐ చర్చికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, 30 కోట్ల రూపాయల మంజూరు చేయడం పై హర్షం వ్యక్తపరుస్తూ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,కు నియోజకవర్గ ప్రజలపై ప్రభువు దీవెన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి రాజు, కమిటీ సభ్యులు నవీన్, మైకేల్,తిరుమల్, క్రైస్తవ బంధువులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సిద్దిపేట సిఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలు పాల్గొన్న మాజీమంత్రి హరీష్ రావు



సిద్దిపేట:మేజర్ న్యూస్: తోటి వారిని ప్రేమించి వారికి సహాయం చేయడంతోనే జన్మ దన్యమైతుందని ఏసుప్రభువు చాటాడని అన్నారు హరీష్ రావు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక సీఎస్ఐ చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా చర్చి రెవరెండ్ తో కలిసి భారీ కేక్ కట్ చేశారు హరీష్ రావు.అనంతరం చర్చికి వచ్చిన చిన్నారులకు,భక్తులకు కేక్ తినిపించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతు ప్రపంచంలోనే అతి ఎక్కువమంది జరుపుకునే పండుగ క్రిస్మస్ పండుగ అని తోటి వారిని ప్రేమించి వారికి సహాయం చేయడంతోనే జన్మ దన్యమవుతుందని ఏసు ప్రభువు భోదించాడని తెలిపారు.క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా జరిపిన ఒకే ఒక్క వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లపాటు క్రిస్మస్ కానుకలు కూడా అందించామని గుర్తు చేశారు.ఈ ప్రభుత్వం దాన్ని కొనసాగించలేదని కులమేదైనా,మతమేదైనా,దేశమేదైనా అందరూ సమానమేనని అన్నారు.కొంతమంది వ్యక్తులు కులాల మధ్య,మతాల మధ్య చిచ్చు పెట్టి మనల్ని విడదీస్తున్నారని అటువంటి వారి పట్ల విజ్ఞులైన మనందరం ఒక్కటిగా ఉండి ఈ దేశ,రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళ ప్రసాద్ దంపతులకు నగదు పురస్కారం -ఆత్మీయ సత్కారం

సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్:జానపద కళలో చేసిన విశిష్ట సేవ కు కళ ప్రసాద్ దంపతులు నగదు పురస్కారం తో పాటు, ఆత్మీయ సత్కారం అందుకున్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సారిపల్లి కొండలరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మాజీ తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక సలహాదారులు కేవీ. రమణ చారి,నగదు పురస్కారం దాత సారిపల్లి కొండలరావు, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ గద్దర్ వెన్నెలమ్మ , తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్మన్ అలేఖ్య, జానపద సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వంగా శ్రీనివాస్ గౌడ్, సుంచు లింగన్న ల చేతుల మీదుగా వారిని ఘనంగా సన్మానించారు.



# మండల వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు





మద్దూర్/మేజర్ న్యూస్: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా గ్రామాల్లోని చర్చిలలో క్రైస్తవ సోదరులు కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడు లోక రక్షకుడు ప్రేమ స్వరూపుడు ఏసుక్రీస్తు అన్నారు. అనంతరం ఏసుక్రీస్తు యొక్క బోధనలు వివరించారు. వల్లంపట్ల గ్రామంలోని చర్చిలో గ్రామంలోని 35 మంది వితంతులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంల ఆయా గ్రామాల పాస్టర్లు క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# తన పుట్టుకతోనే ప్రపంచాన్ని శాంతియుతంగా మార్చిన మహోన్నతుడు యేసుక్రీస్తు

**బొల్లారం మున్సిపల్ ప్రజలందరికీ**

**పరలోక ప్రభువు యేసుక్రీస్తు జన్మదిన క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన**

**మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి**




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలో యేసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ వేడుకలను పలు చర్చిలలో శ్రద్ధతో నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ " అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.మున్సిపాలిటీ లోని వైఎస్ఆర్ కాలనీ,అంతిరెడ్డి టవర్స్,చర్చ్ బస్తీ, పోచమ్మ బస్తి లోని పలు చర్చిలలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.పరలోక ప్రభువైన యేసునాథుడి చల్లని దీవెనలు సమస్త జనులపైన ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం పాస్టర్లతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ప్రార్థనా మందిరాల సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలు చర్చిల పాస్టర్లు, క్రైస్తవ సంఘాల సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



# మియాపూర్ రాక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు...



## పాల్గొన్న పీఏసి చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని బికె ఎన్క్లేవ్ కాలనీలో ఉన్న రాక్ చర్చిలో క్రిస్టమస్ పర్వదిన సందర్భంగా నిర్వహించిన క్రిస్టమస్ వేడుకలలో క్రైస్తవుల సమక్షంలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు చేసిన తదనంతరం పాస్టర్ల తో కలిసి పీఏసిచైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ క్రిస్మస్ కేక్ ను కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ స్వామి నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,గంగాధర్, ప్రసాద్,అమరెందర్ రెడ్డి , క్రైస్తవవులు తదితరులు పాల్గొన్నారు.

# పీజేఆర్ 17వ వర్ధంతి కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన విజయారెడ్డి





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : మాజీ సి.ఎల్. పి నాయకులు కీ.శే. పి. జనార్దన్ రెడ్డి 17వ వర్ధంతి ఈ నెల 28 వ తేదీ ఉదయం 10:00 గంటలకు ఖైరతాబాద్ చౌరస్తాలో గల పీజేఆర్ విగ్రహం వద్ద న్న రచిస్తున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని ఆహ్వానించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖైరతాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ పి విజయ రెడ్డి.

# క్రీస్తు బోధనలు అనుసరణీయం

- మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్
- శాంతికి, త్యాగానికి ప్రతీక క్రిస్మస్ పండుగ





జవహర్ నగర్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 25)ః క్రీస్తు బోధనలు అనుసరణీయమని, విశ్వాసులంతా అదే దారిలో నడుస్తూ పొరుగువారిని ప్రేమించాలని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. బుదవారం క్రిస్మస్ సందర్భంగా జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని పలు చర్చిల్లో క్రిస్మస్ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈవేడుకలను వారు విచ్చేసి ప్రార్ధనలు చేశారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పేద క్రైస్తవులకు మేయర్, డిప్యూటి మేయర్ చేతులమీదుగా దుస్తులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...శాంతికి, త్యాగానికి ప్రతీక క్రిస్మస్ పండుగన్నారు. ఏసుక్రీస్తు జన్మదినం లోకానికి ఒక పర్వదినంలాంటిదని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు, ఫాస్టర్, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గోన్నారు.

## క్రిస్మస్ సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే,కార్పోరేటర్



కాప్రా,మేజర్ న్యూస్..మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ క్రైస్ట్ గోస్పల్ మినిస్ట్రీస్ చర్చ్ లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో స్థానిక కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గోన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సోదరులకు యేసు దయ కరుణ ఎల్లప్పుడు కలిగివుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ గొల్లూరి అంజయ్య,బిఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి,ఉల్లెం బాలరాజు,నవీన్ గౌడ్,నిసార్ అహ్మద్ గోరి,శివాజీ,తదితరులు పాల్గోన్నారు.

## రోడ్డుకు ఇరువైపులగల ఆక్రమణలను తొలగించిన ట్రాఫిక్ పోలీస్ నగర అదనపు కమిషనర్ పి. విశ్వ ప్రసాద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సికింద్రాబాద్ బోయిన్‌పల్లి రోడ్డు మార్గంలోగల డైమండ్ పాయింట్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఏదురుగా-ఇంపిరీయల్ గార్డెన్‌నుంచి బోయిన్‌పల్లి మార్కెట్‌వరకుగల ప్రధాన రోడ్లుకు ఇరువైపులగల ఫుట్‌పాత్‌లమీద వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు పూర్తి దృష్టిని కేంద్రీకరించినట్లు ట్రాఫిక్ నగర అదనపు పోలీస్ కమీషనర్ పి. విశ్వప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం ప్రత్యేకంగా ట్రాఫిక్ డి.సి.పి. బి. కె. రాహుల్ హెగ్డే,కంటోన్మెంట్ సి.ఈ.ఓ. మధుకర్ నాయక్,సూపరింటెండెంట్ దేవేందర్, కార్ఖానా పి.ఎస్. ఎస్.ఐ. నరేష్, మారెడ్‌పల్లి ట్రాఫిక్ ఎస్.ఐ. శ్రీధరట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎల్. మధుబాబు, డి. ఈ.ఓ. ట్రాఫిక్ సిబ్బంది ,లా అండ్ ఆర్డర్ పోలీసు సిబ్బంది,కంటోన్మెంట్ సిబ్బంది,ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో జే.సి.బి.తో ఫుట్‌పాత్‌లమీద వెలిసిన ఆక్రమణ నిర్మాణాలను కూల్చివేయడం జరిగిందని నగర అదనపు ట్రాఫిక్ సి.పి. పి. విశ్వ ప్రసాద్ తెలిపారు.

# అవినీతి రహిత పాలనకు నిర్వచనంగా నిలిచిన నాయకుడు వాజ్‌పేయి

## శతజయంతి వేడుకల్లో బీజేపీ నాయకులు



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్ పేయి 100వ జన్మదినమును పురస్కరించుకొని బీజేపి నాయుకులు బుదవారం ఆయన శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు రహ్మత్‌నగర్ కూడలి అలాగే బోరబండ బస్ స్టాప్ వద్ద ఆ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్యేల్యే అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి వాజ్ పేయి చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దీపక్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అవినీతి రహితంగా ఎలా పాలన అందించాలో ఆచరణలో చేసి చూపించడంతో పాటు భారత దేశ అభివృద్ధికి, రక్షణకు అనేక సంస్కరణలు తీసుకవచ్చిన నాయకుడు అటల్ బిహారీ వాజ్ పేయి అని కొనియాడారు. ఆయన నిస్వార్ధ నాయకత్వాన్ని గుర్తించిన ఆ నాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఇంటికి వెళ్ళి వాజ్ పేయికి భారతరత్న ప్రధానం చేయడమే దీనికి నిదర్శనం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కుంబాల గంగరాజు, అట్లూరి రామకృష్ణ , బంగారు ప్రశాంత్, ప్రేం కుమార్, కొలను సత్యనారాయణ, కిలారి మనోహర్, నాగేశ్వర్ రావు, చంద్ర మోహన్, డివిజన్ల నాయకులు కృష్ణ మోహన్, గణేష్ రెడ్డి, కుమార్ నాయక్, సతీష్ చారి, సంజీవ, మోహన్ రావు, అనుప్ కుమార్, భాస్కర్, అనంత లక్ష్మి , సంగీత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ : మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి 100వ జన్మదిన వేడుకలు బుధవారం ఐఎస్ సదన్ డివిజన్లోని శివాజీ చౌక్ నాగార్జున కాలనీ కమాన్ వద్ద నిర్వహించడం జరిగింది.ముఖ్యఅతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి పాల్గొని అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ జంగల్ శ్వేత మధుకర్ రెడ్డి మాట్లాడుతూ 1999లో ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు పదవిలో ఉన్నారు. అలుపెరుగని రాజకీయ నాయకుడిగా 1994లో ఉత్తమ పార్లమెంట్ అవార్డు లభించిన నాయకుడు అటల్ బిహారీ వాజ్పేయి అని తెలిపారు.ఈ కార్యక్రమానికి భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి, మన్నే శ్రీను, రవీందర్ బాబు, అమర్నాథ్ రెడ్డి, రేణుక ముదిరాజ్, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయ సాగు పై దాదాపు 800 మంది రైతులతో ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపరాష్ట్రపతి

- సేంద్రియ వ్యవసాయ సాగు పద్ధతులపై పలువురు రైతులతో ముచ్చటించిన ఉప రాష్ట్రపతి. గవర్నర్.
- మెదక్ జిల్లాలో సేంద్రియ వ్యవసాయం చేసిన రైతులు. గ్రామపంచాయతీ సభ్యులు నా ప్రత్యేక అతిథులు.. వారికి డిల్లీ లో ఆతిథ్యం ఇస్తున్నాను. : ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్



కౌడిపల్లి మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కౌటిపల్లి మండలంలోని తునికి గ్రామంలో బుదవారం నాడు ఏర్పాటుచేసిన కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రకృతి సేంద్రీయ వ్యవసాయ రైతు సమ్మేళనానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఆయన సతీమణి డాక్టర్ సుదేశి దన్ కర్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హజరయ్యారు. వీరిని మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ, మెదక్ ఎంపీ రఘునందన్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గుచ్చంతో ఘనంగా స్వాగతించారు. మొదట కృషి విజ్ఞాన కేంద్రంలో మొక్క నాటిన ఉప రాష్ట్రపతి, అక్కడే ఏర్పాటు చేసిన సేంద్రియ ఎరువులకు సంబంధించిన స్తాల్స్ పరిశీలించారు.. అనంతరం కేవికే లోని వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 655 మంది రైతు కుటుంబాలు సేంద్రియ సేద్యం చేపట్టి దేశంలోనే చరిత్ర సృష్టించారు. వీళ్లంతా మూడు రోజుల పాటు డిల్లీలో నాకు అతిథులుగా రావాలి. ఊరు చిన్నది కాదు, నాకు మార్గ దర్శకం అన్నారు. మెదక్ జిల్లాలో సేంద్రియ వ్యవసాయం చేసిన రైతులు, గ్రామపంచాయతీ సభ్యులు నా ప్రత్యేక అతిథులు.. వారికి డిల్లీ లో ఆతిధ్యం ఇస్తున్నాను. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వికాసానికి లాల్ బహదూర్ శాస్త్రి, జై జావా న్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదంతో వాజ్ పాయ్, జై జావాన్, జై కిసాన్, జై విజ్ఞాన్, జై అను సందాన్ నినాదంతో ప్రధాని మోడీ కృషి చేస్తున్నారు. రాబోయే కొద్ది కాలంలోనే భారత్ ప్రపంచంలో మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించబోతున్నది. 2001 లో అప్పటి ప్రధాని వాజ్ పాయ్ నేతృత్వంలో కిసాన్ దివస్ ను ప్రకటించారు. త్వరలో రజతోత్సవం జరుపుకోబోతున్నది. దేశంలోని 730 పై చిలుకు కృషి విజ్ఞాన కేంద్రాలు, 150 పై చిలుకు ఐకార్ సంస్థలు ఈ వేడుకల్లో భాగస్వాములు కావాలి. భారత ఆర్థిక వ్యవస్థలో రైతుల భాగస్వామ్యం ఉంటేనే దేశం పురోభివృద్ధి చెందుతుంది. దేశంలోని ఇంధన, సహజ వనరులను అవసరం మేరకే వినియోగించుకోవాలి. గ్రామీణ వ్యవస్థలో తమ గ్రామాల్లో పండించిన పండ్లు, కూరగాయలను ఒక యూనిట్ గా ఏర్పాటు చేసుకుని అక్కడే వినియోగించుకోవాలి. ఆ ప్రాంతంలోనే విక్రయిస్తే ఆ గ్రామ వ్యవస్థ ఆర్థికంగా బాగుపడుతుంది. దేశంలో అనేకమంది వ్యవసాయ శాస్త్రవేత్తలు ఉన్నా అనుకున్న విధంగా సాగులో మార్పులు రావడం లేదు. దేశంలో దాదాపు 10 కోట్ల మంది రైతులు ఉన్నారు.. ప్రభుత్వం కల్పించే సంక్షేమ ఫలాలు రైతులకు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యతను మరవద్దు. ప్రభుత్వ విద్యుత్ సబ్సిడిలపై ఆధారపడకుండా సోలార్ ఎనర్జీ పై రైతులకు అవగాహన కల్పించాలి. భారత దేశ రైతులు సాగులో ప్రపంచంలోనే శ్రేష్టమైన రైతులుగా ఎదిగేందుకు కెవికే, ఐకార్ లు కృషి చేయాలి. గాంధీజీ స్వదేశీ నినాద స్పూర్తితో ప్రధాని మోడీ ఫోకల్ ఫర్ లోకల్ పిలుపునిచ్చారు. 1989 లో విదేశీ మరక ద్రవ్య నిలవల్తో పొలుచుకుంటే ఇప్పుడు 700 రేట్లు



పెరిగింది. రైతులతో చర్చించి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలి. ప్రతి భారతీయుడు జాతీయ వాదంపై విశ్వాసం ఉంచాలి. అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ ఆర్గానిక్ సాగు చేస్తున్న 800 మంది రైతులు ఈ సమ్మేళనం లో పాల్గొనడం ఆనందంగా ఉంది. రైతులు మళ్ళీ ఆర్గానిక్ సాగు దిశగా అడుగులు వేస్తున్నారు. రసాయనిక సాగును క్రమక్రమంగా తగ్గిస్తున్నారు. ఏకలవ్య కేవికె సంస్థ ఆర్గానిక్ సాగు దిశలో రైతులకు మేలైన సహకారం అందిస్తున్నదడం పట్ల అభినందించారు. రాబోయే రోజుల్లో మరింతగా ఆర్గానిక్ సాగు విస్తృతికి కృషి అవసరం అన్నారు.

## వన దుర్గ మాత సన్నిధిలో సీఎం రేవంత్ రెడ్డి

### -పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



పాపన్నపేట మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడుపాయల వన దుర్గమ్మ సన్నిధిలో పనులకు శ్రీకారం చుట్టారు ఆయన బుధవారం ఉదయం మంత్రులు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ మంత్రి కొండా సురేఖ తోకలిసి ఏడుపాయల కు చేరుకోగా స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావు, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ బాబులు వేద పండితులు, బాజా భజంత్రీలతో స్వాగతం పలుకగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక అర్చన,పూజలు నిర్వహించారు. వీరికి మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు శాలువాతో సత్కరించగా వేద పండితులు వేద మంత్రాలతో వేదాశీర్వచనంచేశారు. విరికి కమిషనర్ శ్రీధర్ బాబు అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. అనంతరం మెదక్ నియోజక వర్గం లో 409.58కోట్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయానికి విచ్చేసే ప్రధాన రహదారినీ రెండు వరసల రొడ్డుతో పాటు డివైడర్ ఫ్లడ్ లైట్ల ఏర్పాటుకు 35కోట్ల తో పాటు మెదక్ జిల్లా కేంద్రంలో మహిళా శ్రీ శక్తి భవన నిర్మాణం కోసం 5కోట్లు, గిరిజన తండాలకు రవాణా సౌలభ్యం రోడ్ల నిర్మాణం కోసం 52.76కోట్ల, 205కోట్ల తో యంగ్ ఇండియా, ఇంటిగ్రెట్ పాఠశాల, ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణల కోసం 7.4కోట్ల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు 102కోట్ల 32వేల 40వేల రూపాయల చెక్కును స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి కోసం చెక్కును అధికారులు ముఖ్యమంత్రికి




అందజేశారు. అనంతరం ఆయనకు స్థానిక నాయకులు మండలంలోనీ వివిధ గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు కోసం వినతిపత్రం అందజేశారు. వారితో కరచాలనం చేస్తూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగుతూ మెదక్ శతాబ్ది వేడుకల లో పాల్గొనేందుకు వాహనంలో పయనమయ్యారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీలు రఘునందన్ రావు, సురేష్ శెట్కార్, స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే హనమంత రావు,జూకల్ఎమ్మెల్యేలక్ష్మీకాంత్రా వు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రావు, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, నిలం మధు ముదిరాజ్, శ్రవణ్ కుమార్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, చీఫ్ సెక్రటరీ సంగీత,ఐజీ చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, తోపాటు వివిధ శాఖల అధికారులు స్థానిక నాయకులు జిల్లా కిసాన్ సెల్ అద్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంత అప్ప, సుప్రభాత రావు, డిసిసి బి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మెదక్ జిల్లా ఇన్చార్జి ఆంజనేయులు, దుబ్బాక ఇంచార్జీ శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట ఇన్చార్జి హరికృష్ణ, ప్రశాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గోవింద్ నాయక్, నాయకులు భూమయ్య, సతీష్, నరేందర్ గౌడ్, గౌస్, మహేష్ గుప్తా, రాము, శ్రీనివాస్, తోపాటు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం 750 కోట్ల పైచిలుకు రూపాయలతో

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు.







మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..ప్రత్యేక విమానం ద్వారా ఏడుపాయలకి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రెవిన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి,పి.సి.సీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ, ఘనంగా స్వాగతం పలికిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ఎంపీ రఘునందన్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే, సంజీవరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అనంతరం పూర్ణ కుంభం తో స్వాగతం పలికి గర్భ గుడిలోకి తీసుకెళ్లిన ఆలయ పూజారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుర్గ భవాని మాత కు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి ఆలయ పూజారుల ఆశీర్వాదం తీసుకున్నారు. తర్వాత 750 కోట్ల పైచిలుకు రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసి మెదక్ చర్చికి బయలుదేరారు. ఏడుపాయలలో శంకుస్థాపన చేసిన పనుల వివరాలుమెదక్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల కోసం రూ..750 .కోట్ల పైచిలుకు విలువైన పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడుపాయల లో శంకుస్థాపన మెదక్ ఇందిరా మహిళా శక్తి భవనం 5 కోట్లు ఏడుపాయలలో బీ టీ రోడ్డు, డివైడర్, హై మాస్ట్ లైట్ల ఏర్పాటు కోసం రూ.35 కోట్లు గిరిజన తండాలకు రూ.45.32 కోట్లతో రోడ్ల నిర్మాణం అర్అండ్ బీ రోడ్ల నిర్మాణం పనుల కోసం రూ.7.44 కోట్లు శతాబ్ది వేడుకలు జరు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్కూల్.203కోట్లు స్వయంసహాయక గ్రూప్ లకు బ్యాంకు లింకేజ్ కోసం 100 కోట్ల రూపాయల చెక్కును ముఖ్య మంత్రి అందచేసారు

